ఎస్పీ ఆకస్మిక తనిఖీ

3

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం, 23, సెప్టెంబరు, 2025 పేజీలు 4

సీఎం పర్యటించినా అందని పరిహారం

4

- పంటలు మునిగి నష్టపోయిన మంజీరా పరివాహక ప్రాంతం రైతులు
- మాజీ ఎమ్మెల్యే సురేందర్
- అఖిల పక్షం ఆధ్వర్యంలో మహాధర్నా
- నిరసనకు మద్దతు తెలిపిన నేత
- జాతీయ రహదారిపై ట్రాఫిక్ జాం
- ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడిన జాజుల
- వారంలో పరిహారం అందేలా చూస్తామని హామీ
- శాంతించి ఆందోళన విరమించిన అన్నదాతలు

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్22 (ప్రజాజ్యోతి):

మరమ్మతుల పనులకు ప్రత్యేక బృందం

2

స్పెషల్ పీపీగా దయాకర్ బాధ్యతల స్వీకరణ

4

పరివార్ అభియాన్ ను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)
మండలంలోని మాత్తమల్ పీహెచ్సీల వైద్యాధికారులు డాక్టర్ శరత్, డాక్టర్ నివృత్తి తేలన్ ఎండి మెడిసిన్ మద్నూర్ ఆధ్వర్యంలో స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ ద్వారా రెండవ రోజు కూడా క్యాంపు నిర్వహించి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా 80 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 16 మందికి బీపీ, 12 మందికి దయాబెటిక్, నలుగురికి క్షయ వ్యాధి, మరో పదిమందికి రక్తనమనను సేకరించి టీవీ హాట్ పంపించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ పథక ప్రధాన ధ్యేయం మహిళల ఆరోగ్యంలో భాగంగా రక్తహీనత తల్లి శిశు సంరక్షణ, మంచి పోషకాహారం, పరిశుభ్రత జీవన శైలి పై ప్రత్యేక అవగాహన, మానసిక ఆరోగ్యానికి కౌన్సిలింగ్ ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సాధికారత కోసం కుటుంబ ఆరోగ్య నిర్ణయాలలో మహిళ న్యాయకత్వం, సమాన భాగస్వామ్యంలపై ఆశ వర్కర్లు మహిళా సంఘాలతో చైతన్యం వంటివి కార్యాచరణలో ఉన్నట్లు తెలిపారు. అలాగే అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ లో భాగంగా రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలన పై ప్రత్యేక అవగాహన కల్పించారు. అనంతరం ప్రస్తుత సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ జనార్ధన్ సూపర్వైజర్ రాణి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు

జిల్లా సీనియర్ నాయకుడిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి
ఈరోజు కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు షాబ్దిపూర్ మాజీ ఎంపీటీసీ,మాజీ ఎంపీటీసీల ఫారం స్టేట్ జనరల్ సెక్రెటరీ, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, నిమ్మ విజయకుమార్ రెడ్డి గారిని, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్, పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీకృష్ణ,బల్ల శ్రీనివాస్, బండారి శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

పంటలో తెగుళ్ల గుర్తింపు

గాంధారి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల శివారు ప్రాంతాల్లోని వరి పంటలను మండల వ్యవసాయ అధికారి రాజలింగం, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో మోగి పురుగు, మెడవిరుపు, ఎండు తెగులు కనిపిస్తున్నాయని తెలిపారు. మోగి పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50తుని 400 గ్రాములు లేదా క్లోరంటనిలిప్రోల్ 60 ఎం.ఎల్ ను ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మెడవిరుపు నివారణకు అజాక్సిస్ట్రోబిన్+టేబుకొనజోల్ 300 ఎం.ఎల్ లేదా ప్రైరాక్సి స్ట్రోబిన్+ట్రైసైక్లోజల్ 250 ఎం.ఎల్ ను నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఎండు తెగులు నివారణకు ప్లాంట్ మైసిన్ 80 ఎం.ఎల్ ం కాపర్ ఆక్సీ క్లోరైడ్ 600 గ్రాములు లేదా అగ్రి మైసిన్ 80 ఎం.ఎల్ ం కాపర్ ఆక్సీ క్లోరైడ్ 600 ఎం.ఎల్ ను ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.రైతులు నత్రజని ఆధారిత ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగ్లూర్ గంగాధర్, బస్సి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు

భిక్కనూరు, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో వైద్యాధికారి యామీమ ఆదేశాలతో మరియు ఇస్సన్నపల్లి, కాచాపూర్, రామేశ్వర్ పల్లి, ఏ ఏ ఎం ఉప కేంద్రంలో స్వస్థనారి సశక్తి పరివర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు అన్ని వైద్య పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ కూడా చేశారు.అదే విధంగా నేత్ర వైద్యుడు రవీందర్ కంటి సమస్యలు ఉన్న 37 మందికి పరీక్షలు జరిపి, అవసరమైన వారికి మందులు మరియు అద్దాలను సూచించారు.ఈ కార్యక్రమం వైద్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు.కార్యక్రమంలో వైద్యాధికారులు దివ్య,మనోజ్, సాధన, అమితా, హరిత మరియు ఏఎన్ఎంలు మాధవి, శ్యామల, యశోద ,మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మరమ్మతుల పనులకు ప్రత్యేక బృందం

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22. (ప్రజాజ్యోతి)
బారీ వర్షాలకు కామారెడ్డి పట్టణంలో రోడ్లపై ఉన్న గుంతలను సిమెంట్ కాంక్రీట్ తో పూడ్చేందుకు , 60 రోజుల పాటు రోజు స్వతహాగా గుంతలను గుర్తించి %డ% పూడ్చేందుకు ఏర్పాటు చేసిన బృందాల తక్షణ మరమ్మత్తు వాహనంను కలెక్టరేట్లో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక వర్షాలతో కామారెడ్డి పట్టణంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులను వేగంగా నిర్వహించేందుకు ప్రత్యేక వాహనాల ద్వారా టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ బృందం 60 రోజులపాటు ప్రతిరోజు పట్టణంలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ సిమెంట్ కాంక్రీట్ తో గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చందర్ నాయక్, మున్సిపల్ డిఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22. (ప్రజాజ్యోతి)
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం అర్జిలు మొత్తం 110 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలా త్రిపురసుందరిగా దర్శనం

గాంధారి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)
దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాంధారి లక్ష్మమ్మ దేవి ఆలయంలో బాల త్రిపురసుందరి రూపంలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో కళశ స్థాపన, నవగ్రహ పూజలు, బాల త్రిపురసుందరి 108 అష్టోత్తర నామ పూజలు ఘనంగా నిర్వహించారు.దుపా, దీప, నైవేద్య సమర్పణతో పాటు అమ్మవారికి అభిషేకం చేసి, అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి అమ్మవారి కృపను పొందారు.ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన ప్రకారం రేపు అమ్మవారు గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు.

బాలాత్రిపుర సుందరి దేవి అలంకారం

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి లింగాపూర్ నరసనపల్లి పాత రాజంపేట వివిధ గ్రామాలలో ఈరోజు దుర్గాదేవి నవరాత్రులు నిర్వహించారు దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి ఆలయంలో దుర్గాదేవికి అన్ని విధాల ఏర్పాటు చేశారు సందర్భంగా భక్తులను ఆధ్యాత్మిక ఆనందంతో నింపాయి మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఉదయం వేకో జామిని భక్తులు ఆలయానికి చేరుకొని భవాని దీక్షను స్వీకరించారు అనంతరం వేద పండితులు మంత్రాల మధ్య అమ్మవారి ప్రతిష్టాపన చేసి అభిషేకాలు అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తుల మధ్య ఉత్సవాన్ని నింపి ఆలయ ప్రాంగణాన్ని శక్తి స్వరూపంగా మార్చింది శక్తి నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది 11 రోజులపాటు కొనసాగాను ఉన్నాయని ప్రతిరోజు అమ్మవారు విభిన్న అవతారాల్లో దర్శనం ఇస్తారని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి కబడ్డీకి విద్యార్థుల ఎంపిక

గాంధారి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పెటా సంగెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ క్రీడలో ప్రతిభ చాటారు. కామారెడ్డి జిల్లాకేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ క్రీడామైదానంలో జరిగిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.బాలికల జట్టుకు బానోత్ ఉష కెప్టెన్గా, బాలుర జట్టుకు భుక్య అర్జున్ కెప్టెన్గా ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. అదేవిధంగా అదే పాఠశాల విద్యార్థిని అవంతిక కూడా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన చెప్పారు.ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25వ తేదీ నుండి నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలోని ఇండోర్ స్టేడియంలో జరగనున్న 16వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నారు.విద్యార్థుల ఎంపికపై బమన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ బాధ్యులు గుగ్లోత్ సురేందర్, అధ్యక్షురాలు సేవంత రాథోడ్, బాలకృష్ణ, గ్రామస్తులు, సీనియర్ క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ప్రేమ్ నాయక్ హౌస్ అరెస్ట్

గాంధారి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పెద్దగుజ్జుల్ తండాకు చెందిన గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్ నాయక్ ను పోలీసులు సోమవారం హౌస్ అరెస్ట్ చేశారు.శనివారం గిరిజన విద్యార్థి సంఘం, లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు "చలో సీఎం నివాసం" పేరుతో ధర్నా నిర్వహించేందుకు ఉద్యమకారులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

మండల సమాఖ్య సమావేశం

గాంధారి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల సమాఖ్య సమావేశం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి పుష్పారాణి, కార్యదర్శి అంబలక్ష్మి అధ్యక్షత వహించారు.ఏపీఎం ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో, ఎస్వీఈపీ ఏపీఎం రాజేందర్ సమక్షంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ ఏజెండా అంశాలపై చర్చలు జరిపి, మండల సమాఖ్య ప్రతినిధులు, సీసీలు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేక అతిథులుగా హాజరైన ఎస్ఐ ప్రకాశ్, హెడ్ కానిస్టేబుల్ రమేష్ సభ్యులకు సైబర్ క్రైమ్, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కల్పించి, జాగ్రత్తలు సూచించారు.

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి పట్టణంలోని స్వప్నలోక్ కాలనీలో సోమవారం దుర్గాదేవి నవరాత్రులు దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండవ వార్షికోత్సవ ఉత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంతో నింపాయి. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వేకువజామునే భక్తులు ఆలయానికి చేరుకుని భవాని దీక్షను స్వీకరించారు. అనంతరం కొవ్వూరి హర్ష పంతులు వేద మంత్రాల మధ్య అమ్మవారి ప్రతిష్ఠాపన చేసి అభిషేకాలు, అలంకరణలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తుల మధ్య ఉత్సాహాన్ని నింపి, ఆలయ ప్రాంగణాన్ని శక్తి స్వరూపంగా మార్చింది. శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది పదకొండు రోజుల పాటు కొనసాగనున్నాయని, ప్రతి రోజు అమ్మవారు విభిన్న అవతారాల్లో దర్శనమిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గామాత కమిటీ అధ్యక్షుడు కొడకల గోవర్ధన్ మాట్లాడుతూ హిందూ సంస్కృతిని పరిరక్షించడం, యువతను ఆధ్యాత్మిక మార్గంలో ప్రేరేపించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. స్వప్నలోక్ కాలనీలోని భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మాలదారులు నీలం రమేష్, మచ్చ నాగరాజు, జక్కాని సంతోష్, రాకేష్, లింగం, శివ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు: చిన్న యాదగిరి

బిక్కనూరు, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)
బిక్కనూరు మండలంలో ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ది అని, ఎంగిలి పూల బతుకమ్మను మొదలుకొని సద్దుల బతుకమ్మ వరకు, తొమ్మిది రోజులు మన యాసను ,మన భాషను, మన సంస్కృతిని ప్రతిబింబించే పువ్వుల పండగ ను ప్రతి ఒక్క ఆడబిడ్డ ఆనందంగా జరుపుకోవాలని, అదేవిధంగా భారీ వర్షాల కారణంగా చెరువులు, వాగులు, వంకలు నిండి ఉన్నందున జాగ్రత్తగా బతుకమ్మ వేడుకలను జరుపుకోవాలని సూచించాడు.ఈ కార్యక్రమంలో ఇస్సన్నపల్లి గ్రామ అధ్యక్షుడు యాదగౌడ్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

బిబిపేట మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22
బీసీపేట మండల కేంద్రంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని పురవీధుల గుండా డప్పు మేళాలతో భజనలతో ఆటపాటలతో కోలాటాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి మండపాలలో ప్రతిష్టించారు. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని పెద్దలు పుర ప్రముఖులు ప్రజలు మరియు మహిళలు పాల్గొన్నారు.

శరన్న నవరాత్రి ఉత్సవాలు

ఇందల్వాయి,(ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 22
ఇందల్ వాయి గ్రామం లో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇందల్ వాయి గ్రామం లో చారిత్రాత్మక లక్ష్మణ రహిత రామాలయం లో శ్రీ రామసేనా మీదివాడ శరన్నవరాత్రి ఉత్సవ సమితి వారి ద్వారా రామాలయ ప్రధానా అర్చకులు శ్రీమాన్ శ్రీ కందాళ రాజగోపాల చారి దీపక్ శాండిల్య గారి ఆధ్వర్యంలో సుమారుగా 110 మంది దీక్ష మాల ధారణ స్వీకరించారు ఈ మాల ధరించిన స్వాములు. నవరాత్రి రోజులలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఉదయం మరియు సాయంకాలం రోజు ఒక రూపం తో అమ్మవారిని అలంకరించి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మహిళా మణులు నిత్యం మంగళ హారతులు నైవేద్యాలతో నిత్యం పూజ కార్యక్రమాలను నిర్వహించి దసరా రోజు స్థానిక రామాలయం లో సేవా కార్యక్రమం నిర్వహించి ఉద్వాసన చేసి శుక్రవారం రోజున నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తారు ఈ నవరాత్రి ఉత్సవాలు ఇందల్ వాయి గ్రామం లో విశేషమగా జరుగుతాయి.

ఎస్పీ ఆకస్మిక తనిఖీ

దసరా ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లపై సూచనలు

రాజంపేట సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)
జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ సోమవారం రాజంపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా రోల్ కాల్‌ను పరిశీలించి హాజరు, గైర్హాజరు సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. మానవ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించడం, రోల్ కాల్ ద్వారా క్రమశిక్షణ, నిబద్ధత పెంపొందుతుందని సిబ్బందికి సూచించారు. ప్రతి కేసును నైపుణ్యంతో, నిజాయితీతో విచారించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం ద్వారా మెరుగైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చర్యలపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించి, విపిఒలు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శించాలని సూచించారు. డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా, సమర్థవంతంగా స్పందించాలన్నారు. అదే విధంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో దసరా, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేలా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీ రాజేష్ చంద్ర రాజంపేట పోలీసులకు ఆదేశించారు.

జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ పూర్తి చేయండి

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22. (ప్రజాజ్యోతి)
సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ రామకృష్ణా రావు, ఆర్ అండ్ బి కార్యదర్శి వికాస్ రాజ్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనులు వేగవంతం చేయుటపై ముఖ్యమంత్రి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. ట్రైబల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం చేశారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ , అటవీ శాఖ అధికారి నికిత, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్,ఎల్లారెడ్డి ఆర్టీవో పార్థసింహారెడ్డి ఆర్ అండ్ బి, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ సీటు సాధించిన మోక్ష

రెంజల్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :
రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన గౌడ జాతి ఆణిముత్యం కిష్టాపూర్ మోక్ష తన ఆకుంటథిత, దీక్ష పట్టుదలతో డాక్టర్ కావాలన్న కోరికను నిజం చేసుకుంది. తను నిరుపేద కుటుంబంలో పుట్టిన ధైర్యాన్ని కోల్పోకుండా నీట్ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించి అదిలాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందింది. నిరుపేద కుటుంబానికి చెందిన మోక్షకు ఉన్నత విద్య పట్ల మొదటి నుండే ఆసక్తి, శ్రద్ద ఉండేదని తల్లిదండ్రులు సతీష్ గౌడ్, మాదవి, తెలిపారు.ఆమె సాధించిన ఈ విజయం గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆమెను అభినందనలతో ముంచేత్తారు. ప్రేమతో ఆమెను చదువుల తల్లి అని పిలుస్తూ ఆమె భవిష్యత్తు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులు కుటుంబ కష్టాలు ఎదురైనప్పటికీ తన లక్ష్యాన్ని దూరంగా నిలబడి గెలిచిన మోక్ష పట్టుదల ఎందరికో ఆదర్శమని గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా మోక్ష మాట్లాడుతూ తల్లితండ్రుల సహకారం తోనే విజయం సాధించానని తెలిపారు.

మండల స్థాయి పోటీలకు అంగడి మైదానం సన్నద్ధం

నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్, 22(ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో వచ్చే నెలలో జరగబోయే మండల స్థాయి క్రీడల పోటీల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానికంగా అంగడి మైదానాన్ని విద్యార్థుల క్రీడలకు అనువుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మైదానంలో గ్యామ శోభన్ తన సొంత ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్ తో గడ్డిని తొలగించి, చదును చేస్తున్నారు. ఆటలకు అనువైన వాతావరణం సృష్టించడానికి శుభ్రపరిచే పనులు పూర్తిచేశారు.ఈ కార్యక్రమంలో పిటి అబ్బయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు ఎదురు గట్ల రామ స్వామి గౌడ్, కమిటీ సభ్యులు బోయిడి పురుషోత్తం, మైనారిటీ సెల్ అసిఫ్, బీసీ సెల్ గ్యామా శోభన్,తో పాటు స్థానిక ప్రజలు శంకర్, రాజేశ్వర్, పాల్గొన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండటానికి క్రీడలు ఎంత ముఖ్యమో అందరూ గుర్తుచేస్తూ, ప్రతి ఏడాది జరిగే ఈ క్రీడలు ప్రతిభావంతులైన విద్యార్థులకు కొత్త అవకాశాలు తెస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో చదువుతో పాటు క్రీడలూ సమాన ప్రాధాన్యం కలిగినవే. విద్యార్థులు క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారు. క్రీడల్లో విజయం సాధించే వారు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరుప్రతిష్టలు తెచ్చే అవకాశం ఉంది. అందుకే ఇలాంటి క్రీడలకు తగిన వేదికలు సిద్ధం చేయడం చాలా అవసరం అని పేర్కొన్నారు.సిరికొండలో జరగబోయే ఈ క్రీడలకు మండలంలోని పలు గ్రామాల నుండి వందలాది మంది విద్యార్థులు పాల్గొననున్నారు. స్థానిక ప్రజలు ఈ క్రీడలు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

ఎస్సీ ఎస్టీ కోర్టు స్పెషల్ పీపీగా ఆర్. దయాకర్ బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 22 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆర్. దయాకర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. న్యాయరంగంలో అనుభవం, సామాజిక న్యాయం పట్ల కట్టుబాటు కలిగిన వ్యక్తి స్పెషల్ పీపీగా నియమితులవ్వడం కాంగ్రెస్ నాయకులు ఆనందంగా స్వాగతించారు. ఆయన కొత్త పదవిలో పనిచేసి విజయవంతంగా సామాజిక న్యాయం సాధనలో ముందడుగు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అవసరమైతే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తరపున న్యాయకరమైన పోరాటంలో దయాకర్ గౌడ్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలువురు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రాజన్న, యువజన జిల్లా కార్యదర్శి ఆకాష్ రెడ్డి, యువ నాయకుడు కిషోర్ గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతుల ధర్నా

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 22(ప్రజా జ్యోతి)
పత్తి పంటపై దిగుమతి పన్నును 11% తగ్గించడం పూర్తిగా రైతులకు ద్రోహమని, కార్పొరేట్లకు లాభం చేకూర్చే చర్యగా అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐ యు కె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి. ప్రభార్ మండిపడ్డారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో 200 మంది రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం జేసీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వి. ప్రభార్ మాట్లాడుతూ...రైతులకు సరిపడా యూరియా వెంటనే అందించాలని, పత్తిపై తగ్గించిన సుంకాలను మళ్లీ పెంచాలని,వర్షాలకు దెబ్బతిన్న పంటలకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని,ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మొక్కజొన్న పంట చేతికి వచ్చినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు ప్రారంభించాలన్నారు. ఆర్మూర్, సిరికొండ, భీంగల్, ధర్పల్లి మండలాలతో పాటు జిల్లాలో అనేక చోట్ల వర్షాల కారణంగా పంటలు నీటిపాలు అయ్యాయని, నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ ఏ ఐ యు కే ఎస్ రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం, జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, ప్రధాన కార్యదర్శి బి. బాబన్న, ఉపాధ్యక్షులు జి. నర్సన్న, వి. బాలయ్య, ఆకుల గంగన్న, కార్యదర్శి ఆర్. దామోదర్, బి. కిషన్, యు. రాజన్న, కోశాధికారి ఎం. లింబాద్రి, జిల్లా నాయకులు ఇ. రమేష్, కె. నర్సయ్య, టి యు ఐ సిఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. రాజేశ్వర్, సహాయక కార్యదర్శి ఎం. అనిస్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ప్రతిమ ప్రతిష్టాపన

నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్, 22(ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్, జక్రాన్ పల్లి, మోపాల్, డిచ్పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి సిరికొండ మండలాల్లో భక్త మండలి ఆధ్వర్యంలో సోమవారం దేవి శరన్నవరాత్రి పర్వదినం సందర్భంగా దుర్గా మాత ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో ప్రతిష్టాపించిన దుర్గా మాత విగ్రహానికి పసుపు, కుంకుమతో అలంకరణ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వాహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యువతులు పాల్గొని శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల మధ్య సామాజిక ఐక్యతను, భక్తి భావనను పెంచే అవకాశం కల్పించింది. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

సిద్ధి వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో..

నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్, 22(ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్, సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామంలో సిద్ధి వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో సోమవారం దేవి శరన్నవరాత్రి పర్వదినం సందర్భంగా దుర్గా మాత ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో ప్రతిష్టాపించిన దుర్గా మాత విగ్రహం ప్రత్యేక శిల్పకళతో రూపొందించబడింది. విగ్రహానికి పసుపు, కుంకుమతో అలంకరణ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వాహించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యువతులు పాల్గొని శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల మధ్య సామాజిక ఐక్యతను, భక్తి భావనను పెంచే అవకాశం కల్పించింది. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

అమ్మవారికి విశేష అలంకరణ

రెంజల్, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్) :
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామం లో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దమ్మ గుడి ఆవరణలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రనవరాత్రి రోజులలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఉదయం మరియు సాయంకాలం రోజు ఒక రూపం తో అమ్మవారిని అలంకరించి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మహిళా మణులు నిత్యం మంగళ హారతులు నైవేద్యాలతో నిత్యం పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం రోజున నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తారని తెలియజేసారు. కార్యక్రమంలో శ్రీ సర్వజనిక్ దేవి ఉత్సవా కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

సీఎం పర్యటించినా అందని పరిహారం

పంటలు మునిగి నష్టపోయిన మంజీరా పరివాహక ప్రాంతం రైతులు

మాజీ ఎమ్మెల్యే సురేందర్

అఖిల పక్షం ఆధ్వర్యంలో మహాధర్నా

నిరజనకు మద్దతు తెలిపిన నేత

జాతీయ రహదారిపై ట్రాఫిక్ జాం

ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడిన జాజుల

వారంలో పరిహారం అందేలా చూస్తామని హామీ

శాంతించి ఆందోళన విరమించిన అన్నదాతలు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి):
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట్ మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతంలో పంటలు పూర్తిగా నీటమునిగి రైతులు నష్టపోయారు,నష్టపోయిన పంటకు ప్రభుత్వం నివేదికను తయారుచేసిన నష్ట పరిహారం ఇప్పటివరకు అందించకపోవడంతో సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని రైతులు,అఖిల పక్షం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై మహాధర్నా నిర్వహించి పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రోడ్డుపై బైఠాయించారు.ఈ మహాధర్నాకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలకు పోటెత్తిన వరదతో మండలంలో 5 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని,నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మండలంలో పంటలు రోడ్లు ప్రాజెక్టు కు సైతం నష్టం జరిగిందని,సీఎం రేవంత్ రెడ్డి పంట నష్టం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించకుండా లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్ద బ్రిడ్జిని పరిశీలించి విహారయాత్రకు వచ్చి వెళ్లినట్టుగా తన పర్యటన సాగిందని మండిపడ్డారు. నాగిరెడ్డిపేట్ మండలంలో పంటలు నీటమునిగి రైతులు అరిగోషా పడుతుంటే,సీఎం లింగంపేట్ కు వెళ్లడం ఏంటని ఎద్దేవా చేసారు.సీఎం నియోజకవర్గానికి వచ్చి 18 రోజులు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వం నుంచి రైతులకు నష్టపరిహారం ఊసేలేదని,పంజాబ్ రాష్ట్రం వరదల వల్ల నష్టపోయిన రైతులకు 30 వేల నష్టపరిహారం అందించిందని ,పంజాబ్ రాష్ట్రంలో రైతులకు చెలించినట్లు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.అలాగే నియోజవర్గంలో ఇప్పటివరకు చెరువులు,రోడ్లు మరమ్మత్తులు జరగలేదని,ఎమ్మెల్యే ఎక్కడ అని ప్రశ్నించారు.పంట నష్ట పోయిన రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఒక ఎకరాకు 50,000 చొప్పున అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేదంటే మళ్లీ మరో వారంలో రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని అన్నారు.రోడ్డుపై రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడంతో జాతీయ ప్రధాన ప్రధాన రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.దీంతో పోలీసులు ఆర్డిఓతో మాజీ ఎమ్మెల్యే కు ఫోన్లో మాట్లాడించగా.. వారం రోజుల్లో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు.అనంతరం తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ రాస్తారోకు సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల ఎస్సైలు,40 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు బొల్లు నర్సింహా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యుడు మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాజదాస్,వివిధ రాజకీయ పార్టీల నేతలు,ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.